క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: ప్రతిభావంతులైన ఆడపిల్లలు ఉన్నత విద్యకు దూరంకాకుండా పై చదువులకు 'ప్రదీప్తి ఫౌండేషన్' చేయూతనిస్తోంది. అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గెంట్యాల భూమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కార్మిక, కర్షక కుటుంబాల్లోని ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందిస్తోంది. వన్‌టైమ్ స్కాలర్‌షిప్‌గా అందే ఈ సౌకర్యంతో రూ. 10వేలు అందజేస్తామన్నారు. జిల్లాకు చెందిన వారై ఉండి, ఇంటర్మీడియట్‌లో కనీసం 50 శాతం మార్కులతో పాస్‌తో పాటు కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3లక్షలకు మించని వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్, పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహించి అర్హులను ఎంపికచేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారి బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా స్కాలర్‌షిప్ మొత్తాన్ని జమ చేస్తామన్నారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9885535991 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ


చిన్నారులతో నిర్వాహకులు

సిరిసిల్లకల్చరల్: మార్షల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న చిన్నారులకు ఆదివారం బెల్టులను అందించారు. కే. ధనుష్, ఎండీ షమీ, బి.అమన్, ఎండీ సల్మాన్ ఖాన్ బ్లాక్ బెల్టులు సాధించగా మిగిలిన వారు గ్రీన్, ఎల్లో, బ్లూ, బెల్టులు అందుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రెడ్యానాయక్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డ్రాగన్ ఫిస్ట్ షో ఆకాడమీ అధ్యక్షుడు మా మిడాల సమ్మయ్య, నాగుల కనకయ్య, స్పార్క్ కుంగ్ ఫూ అకాడమీ నిర్వాహకుడు వద్నాల శ్రీ నివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డు అందజేత


అవార్డు అందుకుంటున్న రమేశ్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌కు చెందిన హరిత ప్రేమికుడు దుంపెన రమేశ్‌కు ఆదివారం మంథనిలో శ్రీ గౌతమేశ్వర సాహితీ కళాసంస్థ ఆధ్వర్యంలో జాతీయ అవార్డును అందజేశారు. 13 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై రమేశ్ చూపుతున్న మక్కువను గుర్తించిన ఆయా స్వచ్ఛంధ సంస్థలు మూడు జాతీయ అవార్డులను అందుకున్నారు. రమేశ్ మరోసారి జాతీయ స్థాయి అవార్డు అందుకోవడంపై తెలంగాణ వివేక రచయితల సంఘం ప్రతి నిధులు, సన్నిహితులు, నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

రక్తదానం

తంగళ్లపల్లి: మండలంలోని గోపాల్‌రావుపల్లెకు చెందిన ఎడ్ల దుర్గయ్య చిన్న కూతురు జ్యోతికి ఆపరేషన్ చేయాల్సి ఉండగా ఆదివారం అత్యవసర పరిస్థితిలో అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుండు ప్రేమ్‌కుమార్ రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 8సార్లు రక్తదానం చేశానన్నారు.

'మోదీ సభకు తరలిరావాలి'

ముస్తాబాద్: వేములవాడలో ఈనెల 8న నిర్వహించే ప్రధాని మోదీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు అంజా గౌడ్, శీలం రాజు, గిరి, శ్రీనివాస్‌రావు, మీస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు గడ్డి వితరణ

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శివారులోని రాజన్న గోశాలలోని కోడెలకు వివిధ గ్రామాలకు చెందిన రైతులు ట్రాక్టర్ వరి గడ్డిని ఉచితంగా అందజేశారు. కోడెలకు వరిగడ్డిని అందించే రైతులు నాంపల్లి గుట్ట ప్రాంతంలో ఉన్న రాజన్న గోశాలకు తీసుకురావాలని ఆలయ అధికారులు తెలిపారు.

క్రీడా సామగ్రి అందజేత

ఎల్లారెడ్డిపేట: సిద్దిపేటకు చెందిన క్రీడాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రాచర్లబొప్పాపూర్ స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల క్రీడాసామగ్రి అందించారు. బొప్పాపూర్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్‌లో ప్రతిభ చూపుతున్న విషయం తెలుసుకొని వారికి వాలీబాల్ క్రీడకు సంబంధించిన సామగ్రి అందించారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ

ముస్తాబాద్: మండలంలోని చిప్పలపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగిందని ముదిరాజ్ సంఘం నాయకుడు గాడిచెర్ల దేవయ్య తెలిపారు. ఈ ఘటనపై ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. శనివారం రాత్రి ఆలయ తలుపులు పగులగొట్టిన దొంగలు గర్భగుడిలోకి ప్రవేశించి, హుండీతోపాటు అమ్మవారి బంగారు మంగళసూత్రం, ముక్కు పుడక ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, విచారణ చేపట్టార

ఊపిరి బిగపట్టుకునుడే..

- పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రయాణికుల అవస్థలు
- ఏర్పాటులో జాప్యం
- పట్టించుకోని అధికారులు
- శంకుస్థాపనలకే పరిమితం


ఎల్లారెడ్డిపేట గ్రామం

ఎల్లారెడ్డిపేట: అందుబాటులో పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రయాణికులు, దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని 8 మండలాల్లో పబ్లిక్ టాయిలెట్లు లేవు. కొన్ని ప్రాంతాల్లో శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభానికి నోచుకోలేదు. మండలకేంద్రంతో పాటు వెంకటాపూర్, రాచర్లగొల్లపల్లిలో ఇదే పరిస్థితి. ఎల్లారెడ్డిపేట మండలకేంద్ర జనా భా 9,590 కాగా సమీప 15 గ్రా మాలతో పాటు వీర్నపల్లి మండలం నుంచి నిత్యం సుమారు వేలమంది వివిధ పనుల రీత్యా వచ్చి వెళ్లేవారు గంటల తరబడి మరుగుదొడ్లు, మూత్రశాలల్లేక ఇబ్బంది పడుతున్నారు. వెంకటాపూర్ జనాభా 3,041 కాగా అక్కడా వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. సమీప గ్రామాలైన పోతిరెడ్డిపల్లి, అగ్రహారం, ముస్తాబాద్ మండలం ఆవునూరు, గూడెం, కొండాపూర్, రామ్‌రెడ్డిపల్లె తదితర గ్రామాల నుంచి రోజూ వెయ్యిమంది వరకు ఆయాపనుల నిమిత్తం వచ్చి వెళ్తుంటారు. ఈరెండు గ్రామాలు మేజర్ పంచాయతీలైనా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణాలను మాత్రం పట్టించుకోవడం లేదు. రెండు గ్రామాల్లో కలిపి రూ.14లక్షలు వెచ్చిస్తే అధునాతన పద్ధతిలో పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. పంచాయతీరాజ్, మండలస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో మూత్రశాలల ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి.

నిధులున్నా.. పనులు సున్నా

నిధులు పుష్కలంగా ఉన్నా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఎల్లారెడ్డిపేటలో ఆధునిక టాయిలెట్లు నిర్మాణానికి రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని అధికారులు అంచనాలు తయారు చేశారు. అందుకనుగుణంగా గ్రామ పంచాయతీ నుంచి నిధులను కేటాయించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఆరునెలల క్రితం శంకుస్థాపన చేశారు. అయితే పంచాయతీరాజ్ శాఖ అధికారుల నుంచి డిజైనింగ్‌తోపాటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో పనులు చేపట్టడం లేదు. గతంలో అప్పటి కలెక్టర్ కృష్ణభాస్కర్ ప్రత్యేక చొరవతో రాచర్ల గొల్లపల్లిలో రూ.8లక్షలతో మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అదే తరహాలో ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్‌లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించారు.

ముస్తాబాద్, రాచర్ల గొల్లపల్లిలో మాత్రమే..

ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ఇల్లంతకుంట, తంగళ్లపల్లి, చందుర్తి, వీర్నపల్లి, కోనరావుపేట మండల కేంద్రాల్లో పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని 8 మండలకేంద్రాల్లో సుమారు 2వేల వ్యాపార దుకాణాలుండగా ఆయా కేంద్రాలకు గ్రామాల నుంచి నిత్యం వ్యక్తిగత పనులు, వ్యాపారం నిమిత్తం వేల జనం వస్తూ వెళ్తుంటారు. రాచర్లగొల్లపల్లి, ముస్తాబాద్‌లో తప్పా ఎక్కడ కూడా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించలేదు.


ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి ఎల్లారెడ్డిపేట మండలం దుమాల చెందిన నిమ్మల బాబు. రోజులో మూడు, నాలుగుసార్లు వివిధ పనుల నిమిత్తం ఎల్లారెడ్డిపేటకు వస్తుంటాడు. మూత్రశాలకు వెళ్లాలంటే ద్విచక్రవాహనంపై గ్రామ శివారుకు వెళ్లాల్సిందే. ఇది ఒక బాబు పరిస్థితే కాదు.. ఇలా మండల కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరూ నిత్యం పడుతున్న అవస్థలు. గంటల తరబడి ఊపిరి బిగపట్టుకొని ఉండాల్సిన పరిస్థితి అని పలువురు వాపోతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం


వ్యాపార రీత్యా గంటల తరబడి దుకాణంలో ఉండి మూత్రశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నాం. మరుగుదొడ్లు, మూత్రశాలల్లేక దుకాణాలకు వచ్చే ప్రజలు కూడా అవస్థలు పడుతున్నారు. శంకుస్థాపన చేసి ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలి.
– సత్యం, వ్యాపారి, ఎల్లారెడ్డిపేట

పనులు చేపడతాం


పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాం. పంచాయతీరాజ్ అధికారులు డిజైనింగ్ పంపిన వెంటనే పనులు చేపడతాం. ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్‌లో రూ.10లక్షల చొప్పున ఖర్చు చేసి మోడ్రన్ టాయిలెట్లను నిర్మించాలని నిర్ణయించాం. అందుకు ప్రజలు సహకరించాలి.
– దేవరాజు, కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న పున్నం చందర్

సిరిసిల్లటౌన్/సిరిసిల్లకల్చరల్: విద్యార్థుల కోసం నిపుణులతో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పున్నంచందర్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని కుసుమ రామయ్య జెడ్పీ పాఠశాలలో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సును ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 125 మంది విద్యార్థుల నుంచి అడ్మిషన్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో దూస రఘుపతి, పాఠశాల హెచ్ఎం మోతీలాల్, పోపా సభ్యులు గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, వాసాల హరిప్రసాద్, బైరి రవీందర్, కొక్కుల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, ఆంకారపు జ్ఞానోభ, ఆడెపు వేణు, శ్రీపతి భూమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ


ఆది శ్రీనివాస్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

వేములవాడరూరల్: వేములవాడ నుంచి చందుర్తికి వెళ్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. మల్లిపల్లిలో వాహనాల తనిఖీల్లో భాగంగా అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి


వేములవాడ: 12వ వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ: పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఆదివారం ఓట్లు అభ్యర్థించారు. నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, సాగారం వెంకటస్వామి, చిలుక రమేశ్, కొమురయ్య, రాకేశ్, పుల్కం రాజు, ఇప్పపూల అజయ్, శ్రీనివాస్, గణేశ్, దేవయ్య, వస్తాది కృష్ణ, పీర్ మహమ్మద్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు రాజు, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు రాజిరెడ్డి, నరేశ్, బాల్‌రెడ్డి, శీల ప్రశాంత్, భాను, తలారి నర్సింలు, రాజేశం, దీటి నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, షాదుల్, అభిలాష్, మహేశ్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల, కనగర్తిలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పుల్కం మల్లేశం, సింగం నారాయణ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ జే టోని ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు నేరెళ్ల, జిల్లెల్లలో ప్రచారం చేశారు. పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు బైరి రమేశ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మకాలనీలో ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ పూర్మాని మంజుల, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ యూత్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు దేవయ్య, గర్జనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాకేశ్ గౌడ్ గారు, నాయకులు రవి, జలేందర్, దేవరాజు, విష్ణు, తులసి రామ్, పాల్గొన్నారు

బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్, మాన్వాడ, తడగొండ, బోయినపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు కోసం ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లి, రాచర్లగొల్లపల్లి, బండలింగంపల్లి, రాచర్లబొప్పాపూర్, బాకూర్‌పల్లి తండా, రాజన్నపేట, అక్కపల్లి, గుండారం, తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట, రాగట్లపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు మద్దతుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది అక్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్ ప్రచారం చేశారు. నాయకులు మందాటి దేవేందర్ యాదవ్, రాజుయాదవ్, మహేందర్, లింగంగౌడ్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, కార్తీక్‌గౌడ్, పర్శరాములు, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్ గౌడ్, గిరిధర్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ జెండాల తొలగింపు


జెండాలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సిరిసిల్ల: జిల్లాకేంద్రంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అధికారులు కొరఢా ఝులిపించారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇటీవల కాంగ్రెస్ జెండాలను కట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాలతో కూడళ్లను అలంకరించారు. సిరిసిల్ల మున్సిపల్ అధికారులు కూడళ్ల వద్ద కట్టిన జెండాలను ఆదివారం తొలగించారు. పట్టణ శివారులోని జెండాలను సైతం తొలగించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలతో ఎన్నికల కోడ్ అమలుపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది.

ముగ్గురిపై కేసు

వీర్నపల్లి(సిరిసిల్ల): పోస్టల్ బ్యాలెట్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల ఎఫ్ఎస్‌టీ ఇన్‌చార్జి వెంకన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వీర్నపల్లి మండలం ఎర్రగడ తండాకు చెందిన పోస్టల్ బ్యాలెట్‌ను మాలోత్ సురేశ్ తన వాట్సాప్ ద్వారా మొదట రాయిని సాయికి పంపగా అతను ఎర్రగడ్డకు చెందిన బానోత్ శ్రీనివాస్‌కు పంపారు. శ్రీనివాస్ ఓ వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేశారు. వెంకన్న ఫిర్యాదుతో సదరు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

'దళితులకు క్షమాపణ చెప్పాలి'

తంగళ్లపల్లి: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తమ్ముడు దళితులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సావనపల్లి రాకేశ్ డిమాండ్ చేశారు. ఇటీవల తిమ్మాపూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దళితుల సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి తమ్ముడు ప్రకాశ్ ఇష్టానుసారంగా మాట్లాడి దళిత మహిళలను అవమానించారన్నారు. కవ్వంపల్లి ప్రకాశ్ దళితులకు క్షమాపణ చెప్పాలని, నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దళిత అంబేడ్కర్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇల్లంతకుంట మండలకేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో ఆత్మగౌరవ దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాజ్యాంగ పరిరక్షణ బీఎస్పీతోనే సాధ్యం

బోయినపల్లి: భారత రాజ్యాంగ రక్షణ బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లాల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. బీఎస్పీ ఎంపీ అభ్యర్థి మారెపల్లి మొగిలయ్యకు మద్దతుగా ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఈనెల 6న కరీంనగర్ రాన్నుట్లు తెలిపారు. అల్గునూర్ చౌరస్తా నుంచి గీతాభవన్ వరకు జరిగే ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి తిరుపతి, చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షుడు పిట్ట మనోమర్, తదితరులున్నారు.

పశుగ్రాసం దగ్ధం

ముస్తాబాద్: పోతుగల్‌లో విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు ఎగిసిపడి పశుగ్రాసం దగ్ధమైనట్లు రైతులు నిమ్మల అంజయ్య, అబ్బాగౌడ్, మాధవరావు తెలిపారు. పదెకరాల్లో గడ్డి కట్టలు దగ్ధమయ్యాయన్నారు. సుమారు రూ.65 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం


పూజల్లో పాల్గొన్న భక్తులు

ముస్తాబాద్: మండలకేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హరీశ్‌చారి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. సహస్రనామ పుష్పార్చన, పుణ్యవచనం, నవగ్రహ పూజ చేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందామాంబ కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీపీ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, డాక్టర్ చింతోజు రాజారాం, ఆలయ కమిటీ బాధ్యులు, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి


వీర్నపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తంగళ్లపల్లి: పాపయ్యపల్లెలో..

ముస్తాబాద్: వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు కోరారు. ముస్తాబాద్, గూడెం, పోతుగల్, ఆవునూర్, చిప్పలపల్లి గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, గోపాల్‌రావు, విజయరామారావు,కొమ్ము బాలయ్య, నర్సింహారెడ్డి, శాడ శ్రీనివాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. అక్కపల్లి, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్‌లో ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, మండల అధ్యక్షుడు కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పర్శరాములుగౌడ్, సందీప్, హసన్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బాకూర్‌పల్లి తండా చర్చిలో ప్రార్థనలు..

కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్ లక్ష మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ బాకూర్‌పల్లి తండాలోని చర్చిలో మాజీ సర్పంచ్ అజ్మీరా మంజుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యశ్వంత్ ,గ్రామశాఖ అధ్యక్షుడు నందరాజు, నాయకులు రాజునాయక్, గోపి, విజయ్, రమేశ్, సాయికుమార్, నవీన్, హరీశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. మండెపల్లిలో సింగిల్‌విండో చైర్మన్ దేవదాస్, జిల్లెల్లలో సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్, పాపయ్యపల్లెలో నక్క కొమురయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి, మల్లాపూర్, బూర్గుపల్లి, మల్కాపూర్, వరదవెల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, మాజీ ఎంపీపీలు భాగ్యలత, మాధవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లిలో..

వీర్నపల్లి : మండలకేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కంటం నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా సేవాలాల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, లింబాద్రి, శ్రీనివాస్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు..

కేంద్రం పథకాలను ప్రజలకు వివరించాలి


ఎల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


కోనరావుపేట: నిమ్మపల్లిలో ..

ఎల్లారెడ్డిపేట: నిరుపేదల సంక్షేమమం కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, అన్నారు. మండలంలోని రాచర్లతిమ్మాపూర్, బాకూర్‌పల్లి తండా, ఎల్లారెడ్డిపేట, పదిర, హరిదాస్‌నగర్, రాగట్లపల్లి, నారాయణపూర్‌లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీను, దాసరి గణేశ్, కృష్ణహరి, రవి, సత్యంరెడ్డి, లక్ష్మారెడ్డి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలో బండి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, సంతోష్‌రెడ్డి, నరేశ్, వెంకటేశ్, వెంకన్న, మహేశ్వరి, మోహన్, గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్‌రావు, క్రాంతి, మహేందర్, గోపి, తిరుపతి, మల్లేశ్, సత్యం , శంకర్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపుకోసం పూజలు

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలని కోరుతూ అబుదాబీలోని బీఏపీఎస్ హిందూ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. ఎన్ఆర్ఐలు కుంబాల మహేందర్‌రెడ్డి, ఆరెశరత్‌గౌడ్, పెనుకుల అశోక్, పవన్‌సాయి, శ్రీను, ప్రశాంత్, సాయి, దేవన్న, ఎండపెల్లి తిరుపతి, రమేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి, వెంకట్రావుపేటలో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయాగ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రధాని మోదీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, మండల నాయకులు గొట్టె రామచంద్రం, చీకటి మధు, శ్రీనివాస్, మాజీ జెడ్పీటీ సీ అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ జిన్న అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేంద్ర గౌడ్, బీజేపీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. 8న వేములవాడలో ప్రధాని మోదీ భారీసభలో పాల్గొంటారన్నారు. మండలంనుంచి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. జిల్లా నాయకుడు పవన్‌కుమార్, మండల ఇన్‌చార్జి వీరభద్రం, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, మాజీ అధ్యక్షుడు మల్లేశం , ఎంఆర్‌పీఎస్ నాయకులు లక్ష్మణ్, మంగలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

కోనరావుపేట: అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేశ్‌కుమార్ కోరారు. మరిమడ్ల శివారులో వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లను పరిశీలించారు. నీటి తొట్లలో నీరు నింపకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవుల్లో జంతువులకు ఆహారం లభించక గ్రామాల్లోకి వస్తున్నాయని, వన్యప్రాణులను కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సిరిసిల్ల టౌన్: సమావేశమైన పూర్వ విద్యార్థులు

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల సాహితీ విద్యాసంస్థలో 1994–95లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని శ్రీ వేంకటరమణ ప్రాథమికోన్నత పాఠశాలలో 2007–08లో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మహాలింగేశ్వర గార్డెన్‌లో నిర్వహించారు. పాఠశాలలో చదివిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు కోరెం రాహుల్, పోనగంటి మల్లేశం, స్వర్ణ, కల్లూరి బాలక్రిష్ణ, గీకురు గౌతమి, గిర్ర శిరీష, జనగాం జ్యోతి, పేరాల నందిని, తదితరులు పాల్గొన్నారు.